ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరెడ్డి
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చిట్యాల : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ/ టేకుమట్ల/ చిట్యాల/ గణపురం, జూన్ 13 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం ఆయన రేగొండ, టేకుమట్ల, చిట్యాల, గణపురం మండలాల్లో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. టేకుమట్ల మండలకేంద్రంలోని ఎమ్మార్వీ భవనంలో 31 మందికి రూ.1,00,116 చొప్పున రూ. 31,03,596 విలువ గల చెక్కులను అందజేశారు. అనంతరం టేకుమట్ల– రాఘవరెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగుపై వంతెన పనులను ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు. నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. గణపురం తహసీల్ కార్యాలయంలో 17 మందికి, చిట్యాల ఎంపీడీవో కార్యాలయంలో 80 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నదన్నారు. రానున్న రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. అధికారులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పని చేయాలని లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో సమస్యలు గుర్తించి పరిష్కరిస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమాల్లో రేగొండ ఎంపీపీ పున్నం లక్ష్మి, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, నాయకులు నాయినేని సంపత్‌రావు, పున్నం రవి, మోడెం ఉమేశ్‌గౌడ్, మ్యాకల భిక్షపతి, పున్నం రవి, పట్టెం శంకర్, భిక్షపతి, బొజ్జం రవి, కిష్టయ్య, కాంగ్రెస్ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, జడ్పీటీసీ తిరుపతిరెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, సంపత్‌రావు, అప్పం కిషన్, గణపురం ఎంపీపీ కావటి రజితా రవీందర్, తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీవో భాస్కర్, సొసైటీ చైర్మన్లు కన్నెబోయిన కుమార్‌యాదవ్, గండ్ర సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్‌గౌడ్, పొనగంటి సుధర్మ, కాలియా సాగర్, ఆర్ఐలు దేవేందర్, రహమద్ పాషా, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువన సుందర్, నాయకులు వడ్లకొండ నారాయణ గౌడ్, కొత్త వెంకన్న, పొనగంటి మలహాల్‌రావు, లక్కం రాములు, గుజ్జ గంగాధర్‌రావు, దూడపాక దుర్గయ్య, మామిడి నరసింహస్వామి, పోశాల మహేశ్, బొల్లం భాస్కర్, అంకం శ్రీనివాస్, చిట్యాల ఎంపీపీ దావు వినోద, జడ్పీటీసీలు గొర్రె సాగర్, పులి తిరుపతిరెడ్డి, ఎంపీడీవో జయశ్రీ, ఆర్ఐ రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి మధువంశీ, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యతోనే విద్యార్థుల భవిష్యత్

- అంగన్‌వాడీల్లో ఇంగ్లిష్ మీడియం నర్సరీ
- మంత్రి ధనసరి అనసూయ

విద్యార్థినికి యూనిఫామ్‌ను అందజేస్తున్న మంత్రి సీతక్క, కలెక్టర్, అదనపు కలెక్టర్, ఎంపీపీ

ములుగురూరల్, జూన్ 13 : రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేసిందని, విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందని రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి మంత్రి విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, ఉచిత భోజనం, వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు కాస్మోటిక్స్ ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 19,645 మంది పిల్లలకు ఒక జత ఉచిత ఏకరూప దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టించామని, ఒక జతకు రూ.75 చెల్లిస్తున్నట్లు తెలిపారు. 1,71,150 పాఠ్యపుస్తకాలకు 1,42,510 పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 95,913 నోట్ బుక్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు. తల్లిదండ్రులు పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటారని, వారి ఆశయాలను నెరవేర్చడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రతి పేదవారికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మహనీయుల జీవిత చరిత్ర, వారు చేసిన కృషి, సాధించిన విజయాలు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా బోధించాలని మంత్రి ఉపాధ్యాయులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలల్లోని అంగన్‌వాడీ చిన్నారులకు ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియం నర్సరీ విద్యను అందించనున్నట్లు తెలిపారు.

రూ. 6.91 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టాం : కలెక్టర్ ఇలా త్రిపాఠి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, గురుకులాలు, ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాలల క మిటీలను నియమించి మౌలిక వసతుల కల్పనకు సుమారు రూ. 6.91 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని 99 ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఈ పనులను చేపట్టామన్నారు. అందులో భాగంగా నేటి వరకు 256 పాఠశాలల్లో ఎంపిక చేసిన అన్ని రకాల పనులు పూర్తి చేస్తున్నామని, పాఠశాలలో 95 శాతం పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలకు 6, 268 డ్యూయల్ డెస్క్‌లు, 449 గ్రీన్ చాక్ బోర్డులు అందించామన్నారు.

ములుగు మోడల్ బస్టాండ్ ఏర్పాటు చేస్తా : మంత్రి

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను మోడల్ బస్టాండ్‌గా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సీతక్క అన్నారు. కలెక్టర్‌తో కలిసి మంత్రి బస్టాండ్ స్థలం, పరిసరాలను పరిశీలించారు. బస్టాండ్ పరిసరాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించేందుకు సర్వే చేసి వివరాలు త్వరగా అందజేయాలని తహసీల్దార్ విజయ్‌భాస్కర్‌ను మంత్రి ఆదేశించారు. అనంతరం ఇంచర్ల గ్రామానికి చేరుకొని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోదాంను ప్రారంభించారు. ఆయా కార్యక్రమంల్లో అదనపు కలెక్టర్లు శ్రీజ, మహేందర్‌జీ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీసీవో సర్దార్‌సింగ్, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవీ సుధీర్‌యాదవ్, డీఈవో పాణిని, డీఎస్పీ రవీందర్, సీఐ మేకల రంజిత్ కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవియాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రాములు, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఎంఈవోలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

వెంకటాపూర్ : త్వరలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేయనున్నట్లు మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. పాలంపేటకు వచ్చిన మంత్రిని జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. తమ సమస్యలపై మంత్రి చర్చించి ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. స్పందించిన సీతక్క మాట్లాడుతూ మండల జర్నలిస్టులకు త్వరలో ఇండ్ల స్థలాలు కేటాయిస్తానన్నారు. ఇందుకోసం ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేతి సతీశ్‌యాదవ్, ఒడ్డుల మురళి, యుగేంధర్, శివ, రాము, రవిరాజా, మహేందర్, విజయ్‌కుమార్, సారంగం, శంకర్, కృష్ణారెడ్డి, ధర్మతేజ, భిక్షపతి, వినీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేయాలి

ధర్నా చేస్తున్న ఆశవర్కర్లు

ములుగురూరల్, జూన్ 13 : రాష్ట్రంలో ఆశ వర్కర్లకు పరీక్షలు పెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ వద్ద ఆశవర్కర్లు ధర్నా నిర్వహించారు. ముందుగా డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి జాతీయ రహదారి మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్, ఉపాధ్యక్షుడు గుండెబోయిన రవిగౌడ్ మాట్లాడారు. ఆశ వర్కర్లు గిరిజన ప్రాంతాల్లో 33 ఏండ్ల నుంచి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ శిక్షణ కార్యక్రమాలకు హాజరై వైద్య ఆరోగ్య శాఖలో ఎనలేని సేవ లందిస్తున్నారని తెలిపారు. సీనియారిటీ ఉన్న ఆశ వర్కర్లకు కొత్తగా పరీక్ష పెట్టే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సైలు వెంకటేశ్వర్, లక్ష్మారెడ్డి అక్కడికి చేరుకొని డీఎంహెచ్‌వో అప్పయ్య పిలిపించారు. వారి సమస్యను తెలుసుకున్న ఆయన మంత్రి సీతక్క వద్దకు ఆశ వర్కర్ల యూనియన్ లీడర్లను తీసుకెళ్లి వినతిపత్రం అందింపజేశారు.

గుట్టుగా గుట్కా దందా..

నిషేధం అమల్లో ఉన్నా ఆగని వ్యాపారం

మహదేవపూర్, జూన్ 13 : మండలంలో గుట్కా, పాన్ మసాలా దందా గుట్టుగా సాగుతున్నది. ప్రజారోగ్య ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం పొగాకు, నికోటిన్ ఉన్న గుట్కా, పాన్ మసాలా తయారీ, నిల్వ, రవాణా, విక్రయంపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. ఇదే అదనుగా భావించిన కొందరు అక్రమార్కులు అధిక ధరలకు గుట్కా, పాన్ మసాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, చెన్నూర్, కరీంనగర్, వరంగల్‌తో పాటు పలు ప్రాంతాల నుంచి మధ్యవర్తుల ద్వారా దుకాణాలకు చేర్చుతున్నట్లు తెలుస్తున్నది. అధికారులు గుట్కాదందాపై కన్నెత్తి చూడకపోవడంతో అక్రమార్కులకు వరంగా మారింది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తగ్గుతున్న గోదావరి వరద

కన్నాయిగూడెం, జూన్ 13: మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరిలో వరదప్రవాహం తగ్గుతోంది. గురువారం ఎగువ నుంచి 1400 క్యూసెక్కుల వరద వస్తుండడంతో అంతే మొత్తంలో బరాజ్ 5 గేట్లను ఎత్తి దిగువకు వదులుతున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ఎగువన ఉన్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు వద్ద పూడికతీత పనులు చేపట్టడానికి వారం రోజులుగా బరాజ్ గేట్లను ఎత్తి నీటిని పూర్తిగా విడుదల చేశారు.

ప్రణాళికతో చదివితే పక్కా విజయం : ఎస్సీ

నిరుద్యోగ యువతతో ఎస్సీ కిరణ్‌ఖరే

కాటారం, జూన్ 13 : దృఢ సంకల్పం, పట్టుదలతో చదివితే విజయం మీ సొంతమవుతుందని ఎస్సీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సహకారంతో కాటారంలోని బీఎల్ఎం గార్డెన్‌లో పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే 60 మంది నిరుద్యోగ యువతకు ఎస్సీ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంతో పోటీ పరీక్షలకు దూరమవుతున్న గ్రామీణ యువతకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ఉత్తమ అధ్యాపకులతో శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. నిరంతర శ్రమ, అహర్నిశలు కృషి చేసినప్పుడే కోరుకున్న స్థాయికి చేరుకోగలమని తెలిపారు. కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి, సీఐలు నాగార్జునరావు, రాజేశ్వర్‌రావు, ఎస్సైలు అభినవ్, భవానీసేన్, నరేశ్, మహేందర్, ట్రస్మా అధ్యక్షుడు శ్రీశైలం, నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

అద్దె భవనం వివరాలు తెలపాలి

ములుగురూరల్, జూన్ 13 : సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల నిర్వహణలకు అద్దె భవనం కావాలని డీసీవో జూలూరి యాదిగిరి గురువారం కోరారు.ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో గురుకుల నిర్వహణకు 16 క్లాస్ రూంలు, డైనింగ్‌హాల్, ల్యాబ్ తో పాటు 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులు నిర్వహించేందుకు అన్ని వసతులతో కూడిన భవనం అవసరం ఉందని తెలిపారు. భవన యజమానులు ఫోన్ నంబర్ 9704550188ను సంప్రదించాలన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, సంతీస సతీష్ కుమార్, S/o. వెంకటయ్య, Age: 50, occ: Business, H.No. 11-4-198, 8 ఇంక్లైన్ కాలనీ, రామగుండం, మండలం రామగుండం, జిల్లా కరీంనగర్, వరంగల్ జిల్లా, భూపాలపల్లి గ్రామ పంచాయతి పుల్లూరి రామయ్యపల్లి మండల ప్రజా పరిషత్ భూపాలపల్లి జిల్లా పరిషత్ రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ ఉప జిల్లా పరకాల ఏరియాకు చెందిన మాజె కొంపెల్లి గ్రామ శివారులోని సర్వే నెం. 206/అ మిం.జం.లే విక్రయించిన నివాస ప్లాటు నెం. 289 మొత్తం విస్తీర్ణం 200 చ.గ. లేక 167.24 చ.మీటర్లు, లో కల ఈ హద్దులు.
తూర్పు : అమ్మిన వారి ప్లాటు నెం. 268
పడమర : 40'-0" వెడల్పు రోడ్
ఉత్తరం : గుండా అమరేందర్ గారి ప్లాటు నెం. 288
దక్షణం : గుండపు ఓదెలు గారి ప్లాటు నెం. 290
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వాసవిరాంపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★HIV Prevention Programలో పని చేయుటకు అనుభవం గల Female GNM & ORWలు కావలెను. Send your Resume on or before 15/6/2024, rdmm.wgl@gmail.com, Cont: 9849688581, 9959711470.
NTW-323319

CHANGE OF NAME

★I, SHARMIN SHAMSHUDDIN, R/o. 8-9-183, Polavari Street, Sadashiva Nilayam, Warangal, Telangana. Changed My Name as SHARMIN DHANANI, Daughter of Shamshuddin Sultan Ali.
NT-333711

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565

మంత్రికి వినతి..

ములుగురూరల్, జూన్ 13 : బండారుపల్లి మోడల్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ ఆధ్వర్యంలో గురువారం ములుగులో వినతిపత్రం అందజేశారు. ప్రధాన సమస్య అయిన బదిలీలకు సంబంధించిన కోర్టు కేసులను చొరవ తీసుకొని పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు రుద్రమదేవి, కృష్ణ, రమేశ్, మంజుల, అపర్ణ, సుధారాణి, శ్రీనివాసాచారి, మాధవి పాల్గొన్నారు.

బాలికల డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

ఏటూరునాగారం, జూన్ 13 : మండలకేంద్రంలోని గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం ఈ నెల 23న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ,బీకాం, బీఎస్సీలో ఎంపీసీఎస్, బీజెడ్సీ, కంప్యూటర్ అప్లికేషన్స్, హెచ్ఈపీ, జనరల్ కోర్సుల్లో సీట్లు ఉన్నట్లు తెలిపారు. కళాశాలలో ప్రవేశం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 7901097696 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

లారీ ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు

ములుగురూరల్, జూన్13 : లారీ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన ములుగు మండలం జంగాలపల్లి జాతీయ రహదారిపై జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ఇంచర్ల గ్రామానికి చెందిన కోడిగుడ్ల వ్యాపారి గొట్టెముక్కల నవీన్ పని కోసం టీవీఎస్ ఎక్స్‌ల్‌పై ములుగుకు వచ్చి తిరిగి వెళ్తున్నాడు. జంగాలపల్లి వద్దకు చేరుకోగానే ఏటూరునాగారం వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నవీన్‌కు తీవ్ర గాయాలు కాగా, 108 వాహనం ద్వారా ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు వరంగల్‌కు రెఫర్ చేసినట్లు గ్రామస్తులు వివరించారు.

నేడు లక్ష్మీనర్సింహస్వామి ఆలయ భూములకు వేలం

రేగొండ, జూన్ 13 : లక్ష్మీనర్సింహస్వామి ఆలయ వ్యవసాయ భూములకు నేడు వేలం నిర్వహించనున్నట్లు ఈవో మహేశ్ తెలిపారు. కొడవటంచలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి చెందిన మడుత్తపల్లి గ్రామంలోని వ్యవసాయ భూములకు ఉదయం ఆలయ ఆవరణంలో వేలం ఉంటుందన్నారు.

సింగరేణి ద్వారా నష్టపరిహారం ఇప్పిస్తా..

- మూడు రోజులు పరిశీలించి పూర్తి నివేదికను అందించాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, జూన్ 13 : ఓపెన్‌కాస్ట్ వల్ల జరుగుతున్న నష్టాన్ని అధికారులతో అంచనా వేసి సింగరేణి సంస్థ ద్వారా నష్టపరిహారం ఇప్పిస్తానని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామ శివారులోని ఎస్సీ కాలనీ ప్రజలు ఓపెన్‌కాస్ట్ వల్ల ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని, బ్లాస్టింగ్‌లతో పెద్ద పెద్ద రాళ్లు పడుతున్నాయని తమకు న్యాయం చేయాలని వారు ఫిర్యాదు చేయగా గురువారం కలెక్టర్ గ్రామాన్ని సందర్శించారు. ఓపెన్‌కాస్ట్ వల్ల దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగరేణి అధికారులు, ఆర్డీవో, ఎంపీడీవో, ఎంఈవో, పంచాయతీ కార్యదర్శితో పాటు ప్రజలు పాల్గొని నష్టాన్ని మూడు రోజులు పరిశీలించి పూర్తి నివేదికను అందజేయాలని ఆదేశించారు. బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు దెబ్బతింటున్నాయని, పశువులు చనిపోతున్నాయని ప్రజలు కలెక్టర్‌కు తెలుపగా, నెగెటివ్ ప్రభావం లేదని సింగరేణి అధికారులు చెప్పిన సమాధానంపై కలెక్టర్ మాట్లాడారు. బ్లాస్టింగ్‌తో ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయి నిజమా.. కాదా? చెప్పాలని సింగరేణి అధికారులను ప్రశ్నించారు. మనిషికి భౌతికంగా కలిగే అనుభవం వేరే ఉంటుందని, మీరు బ్లాస్టింగ్ చేయకపోతే ఇక్కడ పగుళ్లు ఎందుకు వస్తాయని, దానికి సమాధానం చెప్పాలన్నారు. జరుగుతున్న నష్టాన్ని అధికారులతో అంచనా వేసి సింగరేణి సంస్థ ద్వారా ప్రతి ఇంటికి నష్ట పరిహారం ఇప్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అంతకు ముందు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఓపెన్‌కాస్ట్‌లో భూములు కోల్పోతున్న గడ్డిగానిపల్లి గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఇళ్ల కొలతలను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. నిర్దేశిత కొలతల ప్రకారం నష్టపరిహారం అందించి, ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ కింద గ్రామాన్ని తరలించి అన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, సింగరేణి జీఎం హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నరేశ్

కాటారం, జూన్ 13 : ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఆర్‌డీవో నరేశ్ హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ మండల స్థాయి ప్రజా వేదికను గురువారం నిర్వహించగా, అర్ధరాత్రి వరకు కొనసాగింది. 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు జరిగిన సుమారు రూ.4 కోట్లకు సంబంధించిన పనులపై మండలంలో సోషల్ ఆడిట్ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. తనిఖీల నివేదికలను ప్రజావేదికలో డీఆర్‌పీలు చదివి వినిపించారు. పలు చోట్ల కొలతల్లో తేడాలు, నాటిన మొక్కలు చనిపోయినట్లు, మస్టర్లలో కొట్టివేతలు ఉన్నట్లు తెలిపారు. అటవీ ప్రాంతంలో చేసిన పనులు సక్రమంగా లేవని వెల్లడించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్ర స్థాయిలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. నిధుల దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు రికవరీ చేయనున్నట్లు చెప్పారు. పలు జీపీలలో అవకతవకలను గుర్తించి రికవరీకి ఆదేశించారు. విజిలెన్స్ అధికారి రొబీనా, ఎంపీపీ సమ్మయ్య, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపీడీవో బాబు, శంకర్‌నాయక్, ఎస్‌టీఎం సాయి జ్ఞానేందర్, ఎంపీవో ఉపేంద్రయ్య, వెంకన్న పాల్గొన్నారు.

మంగపేటలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

మంగపేట, జూన్ 13 : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీపథకం కింద మండల పరిధిలోని 25 పంచాయతీల్లో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు క్షేత్రస్థాయి తనిఖీ చేసిన నివేదికలను మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన ప్రజావేదికలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించగా, పలువురు అధికారులు హాజరయ్యారు. మండల వ్యాప్తంగా రూ.2 కోట్ల 17 లక్షల 7వేల 773 నిధులతో జరిగిన ఉపాధి పనులు జరిగినట్లు చెప్పారు. 25 పంచాయతీల్లో టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీవోలు, అసిస్టెంట్లకు రూ.53,250 జరిమానా విధించారు. టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శుల నుంచి రూ 39,860 రికవరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వెంకటనారాయణ, క్వాలిటీ కంట్రోలర్ ఆఫీసర్ ధరమ్ సింగ్, సోషల్ ఆడిట్ ఇన్‌చార్జి సమ్మయ్య, ఎస్ఆర్పీ కుమార్, ప్రోగాం కో ఆర్డినేటర్ అంజయ్యగౌడ్, ఏపీవోలు సునీత, చరణ్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రేగొండలో చోరీ

9 తులాల బంగారం, రూ.5వేలు అపహరణ

రేగొండ, జూన్ 13 : మండలకేంద్రానికి చెందిన సముద్రాల సురేశ్ ఇంట్లో బుధవారం రాత్రి చోరీ జరిగింది. తొమ్మిది తులాల బంగారం, రూ.5 వేలు నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. బాధితుడు సురేశ్ సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి వెళ్లారు. బుధవారం రాత్రి దొంగలు ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని బంగారం, నగదు ఎత్తుకెళ్లడమే కాకుండా ఇంట్లోని వస్తువులను చిందర వందరంగా పడేశారు. రాత్రి 11 గంటల సమయంలో దొంగలు గోడదూకి పారిపోతుండగా అటుగా వెళ్తున్న గ్రామస్తులు చూసి వెంబడించగా పారిపోయారు. విషయాన్ని ఇంటి యజమానికి గ్రామస్తులు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. బాధితుడు సురేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

##